
*వెనకబడిన కులాలవారికి కల్పించే సౌకర్యాలను జుర్రుకుందుకు ఎంతకైనా వెనుదీయని వారి చర్యను మోసమనాలా, కుట్ర అంటే చాలా?*

# హరిజన్

కొమ్మూరి వేణుగోపాలరావు



డాక్టర్ పద్మ తన నర్సింగ్ హోంలో ఉదయంవేళ చకచక ఓ.పి.పూర్తి చేస్తున్నది. ఆమె ప్రాక్టీస్ పెట్టి కొద్ది నెలలే అయినా త్వరత్వరగా ప్రాక్టీస్ పికప్ చేసింది.

మంచి పేరు తెచ్చుకున్నది. రోజూ డబ్బయి ఎనభయి మంది వరకూ ఓ.పి. వుంటారు. రెండుమూడు డి. ఎండ్. సి.లు వుంటాయి. మూడు నాలుగు లేబర్ కేసులుంటాయి. అలాగే వారానికి రెండుమూడు సిజేరియన్లూ, అన్నే హిస్టిరెక్టమీలూ వుంటాయి. అన్నట్లు అడపాతడపా ట్యూబెక్టమీలు. ఇదంతా ఆమె డిగ్రీ తెచ్చిన చలవ.

అప్పుడే ఓ ప్రెగ్నెంట్ కేసును ఎగ్జామిన్ చేసి.పి.బి. వగైరాలు పూర్తి చేసి పంపించి "నెక్స్ట్" అంది.

నర్సు రాజామణి ఆమెకు కొంచెం దగ్గరగా వచ్చి "ఎవరో మొగతను మీతో మాట్లాడాలంటున్నాడండి" అంది గొంతు తగ్గించి.

"నేను మొగవాళ్ళని ఎగ్జామిన్ చెయ్యనని చెప్పు" అన్నది డాక్టర్ పద్మ విసుగ్గా.

"పేషెంటు కాదండి. పర్సనల్ అంటున్నాడండీ"

"హాస్పిటల్ వర్కింగ్ అవర్స్లో

## మా నూతన ప్రచురణలు

శ్రీకాంత్ -శరత్‌బాబు 30-00
చివరకు మిగిలేది -బుచ్చిబాబు 18-00
శిథిలాలయం -గోపీచంద్ 5-00
మూత్తలు -గొర్రెపాటి వెంకటసుబ్బయ్య 2-50
మాట-మన్నన " 2-50
నా సాహిత్య కృషి " 7-50
వచన పద్యం లక్షణ చర్చ -చేకూరి రామారావు.
సంపత్కుమార 10-00
సమాజానంద స్వామి -దేవీప్రియ 5-00
బాలానంద కథలు (12 భాగాలు) -ఠాగూర్, టాల్‌స్టాయ్ 24-00
జాతక కథలు (12 భాగాలు) —"అపూర్వ" 24-00

### నాటికలు

కోహినూర్ -శశిమోహన్ 2-00
కేటూ డూప్లికేటు -కె. గణపతిరావు 2-50
చరిత్ర -యండమూరి వీరేంద్రనాథ్ 2-00
రుద్రవీణ " 2-00
మాయ -వారాల కృష్ణమూర్తి 2-00
సంస్కృతి -వై. శంకర్రావు 2-00
గంధప్పొరే తీయస్తావు ప్రధానము -ఆర్ విద్యాసాగరరావు 4-00
ఆరంభానికి అంతం -వాసు 2-00
ఉత్తరం -డి. వి. రమణమూర్తి 2-00
నిష్కృతి -పీసపాటి శేషబాబు 2-00

**దేశీ బుక్ డిస్ట్రిబ్యూటర్స్**
కాంగ్రెస్ ఆఫీస్ రోడ్,
విజయవాడ-2.

**దేశీ బుక్ హౌస్,**
నారాయణగూడ,
హైదరాబాద్-29.


పర్సనల్ యేమిటి? తర్వాత రమ్మను."

"చెప్పానండి. అర్జంట్ అంటున్నాడు"

డాక్టర్ పద్మ రాజామణివంక కోపంగా చూసి, ఏదో అనబోయి మళ్ళీ తమాయించుకుని "సరే రమ్మను" అంది.

ఓ నిమిషం గడిచాక ఓ యువకుడు లోపలికి వచ్చాడు. చామనఛాయగా వున్నాడు. సుమారైన పొడ్డూ పొడుగూలో ప్యాంటు. స్లాక్ వేసుకుని వున్నాడు.

డాక్టర్ పద్మ త్రుళ్ళిపడి అతనివంక కళ్ళప్పగించి చూస్తున్నది.

అతనామెవంక చూస్తూ నిండుగా చిరునవ్వు నవ్వాడు. "పద్మా! హౌ ఆర్ యు."

ఆమె జవాబు చెప్పలేదు. నిశ్చేష్టురాలయిపోయినట్లు అలాగే వుండిపోయింది.

"పద్మా! మార్చేనా?"

మెల్లగా కోలుకుని తల ఊపింది.

అతను ఆమె కెదురుగా వున్న కుర్చీలో కూర్చుని 'పద్మా మన అడ్డంకులన్నీ పూర్తయినాయనుకుంటాను. నేనువచ్చాను' అన్నాడు.

ఆమె ఉలకలేదు. పలకలేదు. తలలో ఆలోచనలు చెలరేగుతున్నాయి.

* * *

పద్మ రామనాథశాస్త్రిగారి ఏకైక సంతానం. వాళ్ళదిమధ్యతరగతికుటుంబం. ఆమె అంటే వాళ్ళ కెంతో గారాబం.

శాస్త్రిగారు రోజూ సంధ్య వారుస్తారు. క్రాఫ్ తియ్యంగా వుంటారు. నలభై ఏళ్ళ క్రితం చనిపోయిన తలిదండ్రుల కింకా భక్తిశ్రద్ధలతో తద్దినాలు పెడుతూవుంటారు.

ఇంటర్మీడియట్ చదివే రోజుల్లో పద్మ కాలేజి బ్యూటీ. అంతేగాక అన్ని కార్యకలాపాల్లో యాక్టివ్‌గా పాల్గొంటూవుండేది.

ఆమెతోబాటు ఆనంద్ కూడా అన్ని యాక్టివిటీస్‌లో వుండేవాడు.

అతను హరిజన్.

ఆ సంగతి ఆమెకు తెలుసు. కనుకనే స్నేహాన్ని ఆ పరిధిదాటి ముందుకుపోనివ్వకుండా జాగ్రత్తపడుతూ వచ్చింది. అయితే బయటకెక్కడా అలక్ష్యం కనబడనివ్వలేదు.

కాని ఆనంద్ ఆమెని చూడకుండా వుండలేకపోయేవాడు మానసికంగా ఆమెకు అంకితమై పోయాడు.

ఒకరోజు ధైర్యంచేసి ప్రేమలేఖ రాశాడు. చదువుకుని ఊరుకుంది.

"ఏమిటి నీ జవాబు?" అని అడిగితే నవ్వి ఊరుకుంది. అతనికి దుఃఖం, బాధ. గుండెలనిండా బరువు.... ఏం చెయ్యాలో తెలీలేదు.

మరో ప్రేమలేఖ రాశాడు.

తిరిగి అదే చిరునవ్వు.

ఏమీ తోచని స్థితిలోసందిగ్ధంగారోజులు గడిచిపోతున్నాయి.

ఇంతలో పరీక్షలు వచ్చాయి.

పద్మకు డాక్టర్ కావాలని జీవిత కాంక్ష. ఏప్రాన్ వేసుకుని. స్టెతస్కోప్ చేతిలో సుతారంగా పట్టుకుని తిరగాలనీ తన కోసం పేషెంట్లు పరంపర ప్రవాహంలా రావాలనీ, చకచక ఆపరేషన్లు చేసెయ్యాలని. వేలకు వేలు డబ్బు సంపాదించాలని ఎన్నో కలలు కనేది. రాత్రిందివాళ్ళు కష్టపడి చదివింది. పరీక్షలు రాసింది.

ఫస్ట్‌క్లాస్‌లో ప్యాసయింది. మార్కులు కూడా 70 శాతం - బాగానే వచ్చాయి.

కాని ఈ దేశంలో ఎవరి అభిరుచికి తగ్గట్లు వాళ్ళు చదవటానికి అవకాశాలు లేవు. ప్రతి దానికి అడ్డుగోడలు. అడ్డదారులు.

ఎమ్. బి. బి. ఎస్. సీటు రావాలంటే ఎంట్రెన్స్‌కి కూర్చోవాలి. ఒక్కో మెడికల్ కాలేజికి నూర్లో నూటపాతికో సీట్లు వుంటే రెండు మూడు వేల అభ్యర్థులు పోటీ చేస్తారు. అందులో నలభై ఏభయి సీట్లు షెడ్యూల్డ్ కులాలు మొదలైన వారికి రిజర్వ్ చెయ్యబడతాయి. మిగతా వాటికి ఓపెన్ కాంపిటీషన్.

పద్మ నిద్రాహారాలు మాని కష్టపడి చదివింది. ఎంట్రెన్స్ పరీక్ష రాసింది.

సీటు రాలేదు.

రెండు మార్కుల్లో పోయింది.

పిచ్చెక్కిపోయినట్టయింది. మంచమెక్కింది. ఒక నెల రోజులు లేవలేదు. నిద్రలో అదే కలవరింతలు.

ఆమె పరిస్థితి చూసి తలిదండ్రులు దిగులుపడిపోయారు.

అక్కడక్కడా డొనేషన్ కాలేజీలు లేకపోలేదు. కాని వాటి ధరలు లక్షలలో ఆకాశాన్నంటుతూ వున్నాయి.

శాస్త్రిగారు ఆమెను ఓదార్చడం మినహా యేమీ చెయ్యలేకపోయాడు.

కొన్నాళ్ళకి మళ్ళీ ప్రజ్ఞల్లోపడి తాత్కాలికంగా బి.ఎస్‌సి. లో చేరి కాలేజికి వెళ్ళసాగింది.

కాలేజిలో ఆనంద్ కలిశాడు. బి.కాం. చదువుతున్నాడట. అతను యింటర్ థర్డ్‌క్లాస్‌లో ప్యాసయ్యాడట. మెడిసిన్ చదవాలన్న ఆశాలేదు, ఆలోచనాలేదు.

ఎంతో ఆప్యాయంగా పలకరించాడు.

ఆమె నిర్లిప్తంగా జవాబు చెప్పి వెళ్ళిపోయింది.

అప్పుడప్పుడూ కలిసి మాట్లాడుతూనే వున్నాడు. అయినా అదే నిర్లిప్తత

అయినా అతను ఆశలు పెంచుకుంటూనే వున్నాడు. కొన్నికొన్ని విషయా

ఒక్క ఎకరని పెంచుకోకుండా మానవుడు వుండలేడు కాబట్టి.

ఏడాది గడిచిపోయింది మళ్ళీ ఎంట్రెన్స్ పరీక్షల టైము వచ్చింది

పద్మ ఇంట్లోంచి కదలకుండా కఠోర తపస్సులా చదివింది. కనబడ్డ పుస్తక మల్లా చదివింది. పూనకం పూనినట్టు చదివింది.

ఎంట్రెన్స్ రాసింది.

రిజల్ట్స్ వచ్చాయి.


సెలెక్ట్ కాలేదు.

డీయింటయి పడిపోయింది. తెలివి వచ్చాక పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడటం మొదలుపెట్టింది. ఆ ఉన్మాదంలో డాక్టరు చేసినట్లు యాక్షన్ చేస్తూ వుండేది.

"పద్మా! ప్లీజ్! అలా నవ్వకు. నాకేం కావాలో, ఏం లేకుండా నేను జీవించలేనో నేను అర్థం చేసుకున్నాను. కాదనకు నేను చచ్చిపోతాను."

ఇంతలో మెరుపులా ఆమెకో ఆలోచన వచ్చింది. తన వయసు ప్రకారం యింకో సారికన్నా మెడికల్ ఎంట్రెన్స్‌కి వెళ్ళటానికి అవకాశం లేదు. రెండు పరాజయాల తర్వాత యీసారి అంత యిన్‌స్పిరేషన్‌తో చదువుతానన్న నమ్మకం లేదు.

ఇతన్ని పెళ్ళి చేసుకుంటే? తను హరిజన్ అయిపోతుంది. బహుశా తన యింట రీమీడియట్ మార్కులతోనే అప్పుడు సీటు రావచ్చు. ఎంట్రెన్స్‌లోని మిత్తం లేకుండా ఒకవేళ ఎంట్రెన్స్ రాయమన్నా కళ్ళు




తలిదండ్రులు బెంబేలు పడిపోయారు.

ఎలాగయితేనేం కొన్నాళ్ళకి మామూలు మనిషయింది.

ఈ లోగా మార్కులు వచ్చాయి. అర మార్కు తేడాతో సీటు పోయిందని తెలిసి ప్రాణం విలవిల్లాడింది.

కాలేజీకి వెడుతోంది.

ఆమె పరిస్థితి చూసి ఆనంద్ బాధ పడ్డాడు. ఎన్నోసార్లు ఏకాంతంగా కలుసుకున్నారు ఆమెను సంతోషపెట్టడానికి ప్రయత్నించాడు.

ఓ రోజు అడిగేశాడు.

"పద్మా నువ్వు లేకుండా నేను బ్రతకలేను"

పద్మ నవ్వింది.

మూసుకుని ఆ మార్కుల్ని తెచ్చుకో గలదు ఆ తరగతుల వాళ్ళ పరిధుల్లో.

తానతన్ని ప్రేమిస్తోందా?

తెలియదు.

అతనంటే తనకు యిష్టమా?

తెలియదు.

అయినా చేసుకుంటుంది— మెడికల్ సీటుకోసం.

కాని తలిదండ్రులకేం సమాధానం చెబుతుంది? తల్లి ఆత్మహత్య చేసుకుంటుంది. తండ్రికి మతి భ్రమిస్తుంది.

ఆలోచించింది. ఏదో పథకం తట్టింది.

"ఆనంద్! నిన్ను పెళ్ళి చేసుకుంటాను" అన్నది.

ఊహించని జవాబు. అతని ముఖంలో వెయ్యి మెరుపులు మెరిశాయి.

తర్వాత రెండు నెలలు ముందుగా యేర్పాట్లన్నీ చేసుకుని, స్నేహితులతో స్టడీ టూర్‌కని యింట్లో చెప్పి ఆనంద్‌తో బయటకు వచ్చింది.

నెలరోజుల ముందుగానే అతను రిజిస్ట్రార్ ఆఫీసులోని తతంగమంతా పూర్తి చేశాడు. కొంతమంది స్నేహితుల సాక్షిగా వివాహం జరిగింది.

ఆ రాత్రి హోటల్ రూంలో.... అతనామె దగ్గరకు రాబోయాడు.

పద్మ ముందు ఆలోచించుకున్న పథకం ప్రకారం అన్నది. "ఇప్పుడు కాదు."

"ఎప్పుడు?"

"మనది రహస్య వివాహం, నా తలిదండ్రులకి తెలీకుండా చేసుకున్నాను. వాళ్ళకి హఠాత్తుగా తెలిస్తే గుండెపగిలి చస్తారు. టైము చూసుకుని వాళ్ళ అంగీకారం పొందేదాకా.. మనమిద్దరం కేవలం స్నేహితులం అంతే."

అతను ప్రతిభుడయాడు.. కాని ఆమె మీద ప్రేమకొద్దీ ఈ దారుణం భరించి దూరంగా జరిగి పడుకున్నాడు.

రోజులు.... నెలలు .... గడిచిపోతున్నాయి. కాలేజీలో కలుసుకుంటున్నారు. విడిపోతున్నారు. ఈ విషయం ఆమె తలిదండ్రులకి తెలిసేదెప్పుడో అతనికి తెలియటల్లేదు. ఓపికతో నిరీక్షిస్తున్నాడు.

లీగల్‌గా ఆమె యిప్పుడు హరిజన్. సటుంబంలో మాత్రం బ్రాహ్మణ పిల్ల.

ఏడాది గడిచింది.

మెడికల్ ఎంట్రెన్స్ దగ్గరవుతోంది. ఈసారి పేపర్లన్నీ జతపరుస్తూ హరిజన్‌గా అప్లయి చేసింది.

సీటు వచ్చేసింది.

ఆమె కల ఫలించింది. కాని జీవితంలో నవాలును ఎదుర్కొనవలసి వస్తోంది.

ఆనంద్ ఆమెకి దూరంగా వుండలేకపోతున్నాడు. వారం వారం మెడికల్ కాలేజి హాస్టల్‌కి వెళ్ళి పలకరించి వస్తున్నాడు.

"మనం దగ్గరయేది ఎప్పుడు?"

"ఆ రోజు రావాలి."

"ఏ రోజు?"

"నా చదువు పూర్తయే రోజు. నా తలిదండ్రులకి నేను ధైర్యంగా చెప్పగలిగిన రోజు"

"ఎప్పుడు వస్తుంది?"

పద్మ నవ్వు.

సంవత్సరాలు గడిచిపోతున్నాయి. అతను బి. కాం. పూర్తిచేసి గవర్నమెంటు ఉద్యోగంలో చేరాడు.

దగ్గరలోవుంటే వారంవారం వచ్చేవాడు •

## దీపావళి మిరుమిట్లు

దరిద్రంలా చుట్టూ
చిమ్మ చీకట్లు
ఎన్నికల్లా ఎప్పుడో
దీపావళి మిరుమిట్లు

అభ్యర్థుల వాగ్దానాల్లా
తాబా రవ్వల హోరు
నాయకుల ఆశయాల్లా
తారా జువ్వల జోరు

పార్టీల నినాదాల్లా
టపాకాయలు పేలు
ఓట్ల రోజు మమతల్లా
వెన్నెల పూల జాలు

అరచేత వైకుంఠం చూస్తుంది
ఆ ఓట్ల రోజు ధాత్రి
అందాల వెలుగులు ప్రసవిస్తుంది
అలాగే, దీపావళి రాత్రి

మిగిలేదేమిటి ఓటు జారితే
గోడలమీది రాతలు తప్ప!
మిగిలేది దీపావళి తెల్లారితే
ఇంటింటి ముంగిట మసికుప్ప!

అయినా ఆ సందడిలో ఎవరికీ
ఆలోచించాలనిపించదు
ఆపైన ఎన్నికల్లాగే కొన్నాళ్ళు
దీపావళి కనిపించదు.

—భండారు పర్వతాలరావు

దూరంలోవుంటే వుత్తరాలు రాసేవాడు.

ఎమ్ బి.బి.ఎస్. ప్యాసయింది.

ఎంతో ఆశతో వచ్చాడు.

"హౌస్ సర్జన్సీ పూర్తవాలీ. నా కాళ్ళ మీద నేను నిలవ గలగాలి."

మరో ఏడాది. అదీ గడిచింది.

ఆనంద్ ఆబగా వచ్చాడు.

ఇప్పటి రోజుల్లో వొట్టి ఎమ్.బి.బి. ఎస్. లాభంలేదు. చదువు మీద నా తృష్ణ చల్లారలేదు. నేను గైనిక్ ఎం.డి.చేస్తాను.

ఏం చేస్తాడు? సరే అన్నాడు.

మరో మూడేళ్ళు గడవాలి విద్యమీద ఆమె కోరికలన్నీ నెరవేరుతున్నాయి. ఇంకా కొన్నాళ్ళలో ఎం డి. కాబోతోంది.

ఇంతలో అతనికి విదేశాలకి వెళ్ళే అవకాశం వచ్చింది. ఆమెని విడిచి వెళ్ళాలని లేదు. కాని దగ్గరగా వుండి దూరంగా వుండడంకన్న దూరంగా వుండి దూరంగా వుండటం మేలనుకున్నాడు.

ఆమెని కలుసుకుని తన బాధ వెలిబుచ్చి వెళ్ళలేక వెళ్ళలేక వెళ్ళాడు.

అక్కడ్నుంచీ ఎన్నో ఉత్తరాలు....

ఆమె ఎం. డి. అయింది.

* * *

"ఎప్పుడు వచ్చావు?" డాక్టర్ పద్మ చివరకు అడిగింది.

'ఈ దేశంలోకి మొన్నే అడుగుపెట్టాను- ఈ ఊరికి యింతకుముందే వచ్చాను'

ఆమె ఏమీ మాట్లాడలేదు.

"పద్మా! నీ కోసం పరుగు లెత్తుకుంటూ యెంత సంతోషంగా వచ్చానో తెలుసా?"

ఆమె తల ఊపింది.

"పద్మా! యిప్పుడు నువ్వు సంపూర్ణమైన వ్యక్తివి. నీ కాళ్ళమీదనే నువ్వు నిలబడ గలిగిన డాక్టర్‌వి. ఏ ప్రతిబంధకాలూ లేవనుకుంటాను.

"ఉన్నాయి" వున్నట్లుండి ఆమె కఠినంగా అంది.

"ఏమిటి?" తెల్ల బోతూ అన్నాడు.

"మా తలి తండ్రు లింకా బ్రతికే వున్నారు."

"ఉంటే?"

"వాళ్ళ విషయం తెలిసి గుండెలు పగిలిచావటం నేను భరించలేను.

"అవును. వాళ్ళ వివాహాన్ని హర్షించలేరు. వాళ్ళు నాకు జన్మనిచ్చిన వాళ్ళు. వాళ్ళని కష్టపెట్టే హక్కు నాకు లేదు."

"కాని నేను నీ భర్తను"

ఆమె గుండె రాయి చేసుకుంది. "కావు"

"పద్మా!"

"ఇప్పుడు నువ్వు నా భర్తవి కావు. మన మిద్దరం కొన్ని సంవత్సరాల క్రితం రిజిష్టర్ మేరేజి చేసుకున్నాం. నీకు గుర్తుందో లేదో. దానికి యిన్ని సంవత్సరాలని కాలవరిమితి పెట్టుకున్నాం. కావాలంటే ఆ కాగితాలు నీకు చూపిస్తాను. సరిగా నిన్నటితో ఆ గడువు తీరిపోయింది. ఈ రోజు నుంచి మన మిద్దరం భార్యాభర్తలం కాదు."

"పద్మా! అంటే మనది కేవలం కాగితాలమీద పెళ్ళా?"

ఆమె కళ్ళలో నీళ్ళుతిరగబోతున్నాయి. నిగ్రహించుకుంది-అంతే.

"అయితే ఇప్పుడు మనమెవరం?"

"ఎవరూ కాదు."

"పోనీ ఇప్పుడు మనం సంపూర్ణంగా ఎదిగిన వ్యక్తులుగా తిరిగి ఎందుకని పెళ్ళి చేసుకోకూడదు?"

ఆమె తల అడ్డంగా త్రిప్పింది. "చేసుకోను."

"ఎందుకని?"



కుడి, యెడమల దీపాలే!
గుండెల్లో దీపాలే!

చిత్రం : వి. యస్. రావు, తెనాలి

"నేను కావాలని దేనికి దూర మయానో దానికి దగ్గరగా రాలేను గనుక."

"రాలేవా? రావాలని లేదా?"

"రెండునూ."

ఆమె ముఖంలోకి చూశాడు. అందులో కఠినత్వాన్ని అర్థం చేసుకొన్నాడు. ఇక లాభంలేదని తెలుసుకున్నాడు

కళ్ళముందు చీకట్లలో ప్రపంచం గిర్రున తిరుగుతోంది.

ఎలాగో శక్తినికూడదీసుకుని లేచినిల్చున్నాడు. "థ్యాంక్యూ పద్మా!"

బయటకు నడిచాడు.

ఏమీ తెలియడంలేదు తిండిలేదు తిప్పలు లేదు. పిచ్చివాడిలా తిరుగుతున్నాడు రోడ్ల వెంట.

మధ్యాహ్నం గడిచింది. సాయంత్రం గడిచింది. చీకటిపడింది.

పార్కులోకొచ్చి కూర్చున్నాడు.

ఎవరో మాట్లాడుతున్నారు రేడియోలో హరిజనుల గురించి, హరిజనులమీద జరుగుతున్న అత్యాచారాల గురించి. హరిజనులు గురి అవుతున్న అన్యాయాల గురించి.

అతనికి ఆవేశం వచ్చింది. ఇది తెలియదు. ఈ కొత్త అత్యాచారం. ఈ కొత్త అక్రమం యెవరికీ తెలియదు. ఇలా కూడా పడుతోన్న క్షోభ ఎవరికీ తెలియదు. ఎవరికీ అర్థంకాదు.

గబగబ పార్కులోంచి బయటకువొచ్చి హోటలువైపు నడిచారు.

ఓ పావుగంట తర్వాత హోటల్ రూంలో కూర్చుని ఆవేశంతో చేతులు వొణుకుతూండగా జగ్‌జీవన్ రాంకిఉత్తరం రాస్తున్నాడు. ●